పత్రికాప్రకటన                                                                 కాకినాడ, ఏప్రిల్ 26, 2018.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రభుత్వఉద్యోగులకు సాలరీ పేకేజ్ పథకంను ప్రారంభించిందని దీనిని ఉద్యోగులందరూ వినియోగించుకోవాలని జిల్లా కలెక్టరు కార్తికేయ మిశ్రా తెలిపారు. గురువారంనాడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు కలక్టరు కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సాలరీపేకేజ్ శిబిరంను జిల్లా కలక్టరు కార్తికేయమిశ్రా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కల్పిస్తున్న సాలరీ పేకేజ్ మరియు బంధన్ పర్సనల్ రుణాలపై సమావేశం ఏర్పాటు చేసి  కలక్టరు కార్యాలయ ఉద్యోగులకు అవగాహన కల్పించాలని డిఆర్ఓ ఎస్.వి.ఎస్ సుబ్బలక్ష్మికి సూచించారు.  ఉద్యోగులకు తక్కువ కాలంలో వ్యక్తిగత రుణాలు మంజూరు, ఇన్యూరెన్స్ పథకాలు, ఇన్యూరెన్స్ ద్వారా పెన్షన్ చెల్లింపుకు అటల్ పెన్షన్ యోజన పథకం నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రాజమహేంద్రవరం డిజిఎమ్ గిరిధర్ మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ లో సాలరీ అకౌంట్ లేకపోయిన ఏబ్యాంక్లో ఖాతా ఉన్నవారయినా ఈ బ్యాంక్ లో రుణ సౌకర్యం పొందవచ్చన్నారు. రుణ సదుపాయంతో పాటు లాకర్ వాడుకుంటే చార్జీల్లో  25శాతం రాయితీ కల్పిస్తామన్నారు. రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులతో పాటు, కార్పొరేట్ సంస్థలు, పారామిలటరీ డిఫెన్స్, పోలీస్, నావిఉద్యోగులకు ఈ సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఎక్కువ టెక్నికల్ సపోర్టు ఉన్నందున స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా త్వరితగతిన ఎటిఎం సౌకర్యం, ఆన్ లైన్ బ్యాంకింగ్ తదితర సదుపాయాలు ప్రజలకు అందజేస్తుందని ఆయన తెలిపారు. హౌసింగ్ లోన్స్, కార్ లోన్స్, ప్రోపర్టీలోన్స్, ఎడ్యూకేషన్ లోన్స్ త్వరితగతిన మంజూరు చేయబడునని ఆయన తెలిపారు. స్టేట్ బ్యాంక్ కాకినాడ రీజనల్ మేనేజర్ రాజారామ్మోహనరావు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులు సాలరీ పేకేజ్ మరియు బంధన్ పర్సనల్ లోన్స్ పథకం లో చాలా ఉపయోగాలు ఉన్నాయని దీనిని వారు వినియోగించుకోవాలని కోరారు. స్టేట్ బ్యాంక్ లో జీతం ఖాతా ప్రారంభిస్తే ప్రతినెల జీతం జమ అవడంతో పాటు ప్రమాదాలు జరిగినా ఎక్సిడెంట్ కవరేజ్ సదుపాయం కలదన్నారు. తీసుకున్న రుణాలకు తక్కువ వడ్డీ రేటని చెప్పారు. యోనాయాప్ ను డౌన్ లోడ్ చేసుకొంటే చాలా ఉపయోగాలు ఉన్నాయన్నారు. ఇంట్లోనుంచే అకౌంట్ ప్రారంభించవచ్చని 130 సర్వీసులో ఈ యాప్ లో ఉన్నాయన్నారు. ఎటిఎం సౌకర్యం ఉందని దీనిని ఉపయోగించడం ద్వారా క్యాష్ బ్యాంక్ ఆఫర్స్ వస్తాయన్నారు. స్టేట్ బ్యాంక్ ఆన్లైన్ ఎక్కౌంట్ద్వారా ఇంట్లో అందరికి ఖాతాలు ప్రారంభించవచ్చన్నారు. జీరో బ్యాలెన్స్ తో ఖాతాలు ప్రారంభించవచ్చని ఎటిఎం సౌకర్యంను ఏబ్యాంకు నుండి అయినా ఎన్నిసార్లయినా చేసుకోవచ్చన్నారు. ఫ్రీపర్సనల్ ఎక్సిడెంట్ జరిగినా మరణించిన 20లక్షల రూ.ల వరకు ఇన్యూరెన్స్ సదుపాయం కలదన్నారు. ఆరోగ్యభీమా పాలసీ చేసుకుంటే ఫోన్ చేస్తే అంబులెన్స్ లేదా కారు వచ్చి ఆసుపత్రికి తీసుకొని వెళ్లి వైద్య పరీక్షలు చేసి వైద్యం చేసి ఇంటికి పంపిస్తుందన్నారు. బంధన్ పథకం ద్వారా ఏ బ్యాంకులో అకౌంట్ ఉన్నా 15లక్షల రూ.లు వరకు వ్యక్తిగత రుణం  తీసుకోవచ్చని శని, ఆదివారాలు ఈ రుణాలు ఇచ్చే బ్యాంకు తెరచి ఉంటుందన్నారు. బ్యాంకు లావాదేవీల్లో కస్టమర్స్కు ఎటువంటి సమస్య వచ్చినా వెంటనే పరిష్కరింస్తామని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ కో-ఆర్డినేటర్ హనుమంతు, వివిధ బ్రాంచి మేనేజర్లు కె.పార్వతి, కృష్ణ మోహన్ ఆచారి, సత్యనారాయణ, కిరణ్మయి, రాజశేఖర్, చైతన్య, పిబిఎం సూర్యప్రకాష్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)